మన సమగ్ర
ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
ప్రజావాణి
ఎప్పటి వార్తలు
అప్పుడే...
5 PM
సోమవారం, 02, నవంబర్ , 2026
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
https://epaper.prajavaani.net

ఓట్ చోరీ జరిగితే రాహుల్, రేవంత్
ఎలా గెలిచారు?



హైదరాబాద్:ఓట్ చోరీ ఆరోపణలపై భాజపా తెలంగాణ అధ్య క్షుడు ఎన్. రాంచందర్ రావు కాంగ్రెస్‌పై విమ ర్శలు గుప్పించారు. ఎన్నికల్లో అక్రమాలు జరిగితే రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి ఎలా గెలిచారని ప్రశ్నించారు. ఎస్ఐఆర్ ప్రభావం ఉంటే కేరళలో కాంగ్రెస్ ఎలా విజయం సాధించిందని నిలదీ శారు. కాంగ్రెస్ అబద్ధాలకు కేరాఫ్‌గా మారిం దని విమర్శించారు.కాంగ్రెస్ ఆరోపణ లకు సమా ధానం చెప్పేందుకే కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్‌కు వస్తు న్నారని రాంచందర్ రావు తెలిపా రు. రాజ్యాం గబద్ధ సంస్థలపై ప్రజలకు నమ్మకం పోయేలా చేయడం ప్రమాదకం మన్నారు. అలాంటి పరిస్థితులు దేశంలో అరాచకానికి దారితీస్తాయని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ వైఖరిని ప్రజలకు వివరించేందుకే అమిత్ షా పర్యటన చేపడు తున్నారని చెప్పారు.అమిత్ షా పాదయాత్రకు లక్ష మందికి పైగా హాజరయ్యే అవకాశం ఉందని రాంచందర్ రావు వెల్లడించారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ర్యాలీలో పాల్గొనాలని పిలుపుని చ్చారు. కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలకు హైదరాబాద్ వేదికగా అమిత్ షా సమాధానం చెబుతారని అన్నారు.తెలంగాణలో వచ్చే ఎన్నిక ల్లో భాజపా కచ్చితంగా అధికారంలోకి వస ్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీని బలోపేతం చేసేందుకు ప్రజల్లోకి వెళ్తున్నామని తెలిపారు.

రిటైరైన రెండు నెలలకే దూరం కావడం తీరని లోటు




హైదరాబాద్ : విశ్రాంత ఐపీఎస్ అధికారి బాలసుబ్రహ్మణ్యం మహాన్మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. నగర పర్యటనలో భాగంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి, అక్కడ ఉంచిన బాలసుబ్రహ్మణ్యం భౌతికకాయానికి పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యం చెప్పారు.బాలసుబ్రహ్మణ్యం మృతి పోలీసు శాఖకు, రాష్ట్రానికి తీరని లోటని చంద్రబాబు పేర్కొన్నారు.రిటైరైన రెండు నెలలకే విషాదం: మూడు దశాబ్దాల పాటు నిస్వార్థ ప్రజాసేవ చేసి, పదవీ విరమణ పొందిన కేవలం రెండు నెలలకే ఆయన కన్నుమూయడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అలుపెరగని పోరాటం: గత కొంతకాలంగా క్యాన్సర్ మహమ్మారితో బాధపడుతున్నప్పటికీ.. ఆయన ఏనాడూ ఆత్మస్థైర్యం కోల్పోలేదని, ఒక యోధుడిలా పోరాడుతూనే చికిత్స పొందుతూ నిరంతరం విధులకు హాజరయ్యారని గుర్తు చేసుకున్నారు. ఎప్పటికప్పుడు అప్‌డేట్స్: "ఆయనతో నాకు సుదీర్ఘమైన అనుబంధం ఉంది. నాతో నిరంతరం టచ్‌లో ఉంటూ ప్రభుత్వానికి విలువైన సమాచారం, సలహాలు ఇచ్చే వారు. రిటైర్మెంట్ తర్వాత కూడా ఆయన కోరిన సాయాన్ని అందించాం" అని సీఎం తెలిపారు.


ఖమ్మం జిల్లా మత్స్య లో
మన ప్రజావాణి ప్రకంపనలు.

- మత్స్యశాఖ ఏడి ఆంజనేయులు సస్పెండ్
- ప్రజావాణి కథనాలకు మత్స్యకారుల హర్షం
- మిగిలిన ఇద్దరు మాజీ అధికారులపై చర్యలు..
- తీసుకోవాలంటున్న మత్స్యకారులు
- జిల్లా రాష్ట్రస్థాయిలో అందిన ఫిర్యాదులు..
- ఖమ్మం జిల్లా మత్స్యశాఖ ప్రక్షాళనకు వేళాయనే...?
- సమగ్ర విచారణ కొనసాగించి ప్రక్షాళన చేయాలంటున్న మత్స్యకారులు
- కాంట్రాక్టర్ల గుప్పెట్లో బందీగా మారిన చెరువులు
- మరిచిన రాష్ట్ర స్థాయి అధికారులు..?
- హైదరాబాదులో జోరుగా పైరవీలు అజ్ఞాతంలో కొందరు...?









ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి

ఖమ్మం జిల్లా మత్స్య శాఖలో చోటుచేసుకున్న అవినీతి అక్రమాలపై మన ప్రజావాణి గత కొంతకాలంగా ప్రత్యేక వరుస కథనాలు అందిస్తున్న సంగతి ఉమ్మడి ఖమ్మం జిల్లా పాలకులకు అధికార యంత్రాంగాలకు పాలకవర్గాలకు తెలిసిందే. ఈ నేపథ్యంలో గత కొన్ని నెలలుగా మత్స్య శాఖలో చోటు చేసుకున్న అంశాలు మరియు గత పది సంవత్సరాల కాలంలో నాటి ముగ్గురు మాజీ అధికారుల హయాంలో విచ్చలవిడిగా ప్రభుత్వ జీవోలను ఏమార్చి కాసులను ఎరగా వేసి నూతన సభ్యత్వాలను ఆశ లక్షలాది రూపాయలు కొల్లగొట్టినట్లు ఆరోపణలు విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధన ప్రకారం అర్హత పరీక్షలు ఇతర ప్రాథమిక సూత్రాలను విస్మరించి ఇష్టానుసారంగా సభ్యత్వాలు కల్పన జరిగినట్లు ఈ మేరకు లక్షలాది రూపాయలు చేతులు మారినట్లు ఉమ్మడి ఖమ్మం జిల్లా మత్స్యకారులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. కాగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడమే కాకుండా ప్రభుత్వ ఉచిత చేప పిల్లలను ఆయా చెరువులు రిజర్వాయర్లు కుంటలలో వదిలిన నాటి మత్స్య శాఖ అధికారులు కాంట్రాక్టర్లు దళారీలు అండబలం అర్థబలం కలిగిన వ్యాపార సంస్థలతో ప్రైవేటు ఒప్పందాలు చేసుకొని ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా చేపల చెరువులు కుంటలు కబంధహస్తాలలో బందీ చేసినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరించడం ఆ ప్రైవేటు సెటిల్మెంట్లు వ్యవహారా లు ఖమ్మం జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలోనే జరగటం విశేషం. కాగా ఇన్స్పెక్టర్గా ఖమ్మం జిల్లాలో విధులు నిర్వహించిన నాటి నుండి అవినీతి అక్రమాలకు పాల్పడిన సదరు మాజీ అధ్యక్షుడు పలు జిల్లాలలో పనిచేసినప్పటికీ ఖమ్మం జిల్లాకు ఇన్చార్జిగా రావడం అక్రమాలకు తెర లేపటం ఆ తర్వాత మళ్లీ పని చేసే చోటకు బదిలీ కావడం లేదా అక్కడే ఉండటం కొంతమంది బినామీలకు దళారులకు కాంట్రాక్టర్లకు ఆయా సంఘాల అధ్యక్షులకు సూచనలు సలహాలు ఇస్తూ సంఘాలను న్యాయపరమైన చిక్కుల్లోకి చిక్కుకునేటట్లు చేసినట్లు మత్స్యకారులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. సదరు మాజీ అధ్యక్షుడు హయాంలో లెక్కలేనన్ని న్యాయపరమైన చిక్కులు ఖమ్మం జిల్లాలో నమోదు కావడం సంఘాలు మధ్య ఘర్షణలు వివాదాలు తలెత్తడం సదరు అధికారి పనితీరుకు నిదర్శనంగా పలువురు మత్స్యకారులు వ్యాఖ్యానిస్తున్నారు. కాగా మత్స్య శాఖలో ముగ్గురు అధికారులు హయాంలో మత్స్యకారు సంఘాలు బలహీనంగా మారి కాంట్రాక్టర్ల గుప్పిట్లో బందీగా మారినట్లు పలువురు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్యవహరించాల్సిన జిల్లాస్థాయి అధికారులు నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరించినట్లు పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. కొన్ని సంఘాలకు ఖమ్మం జిల్లాలో గడువు తీరినప్పటికీ పాలకవర్గాలకు ఎన్నికలు పెట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఇన్చార్జిలుగా కొనసాగుతూ కాంట్రాక్టర్లకు ఆయా సంఘాల కొంతమంది ఎగ వేతదారులకు అండగా నిలుస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా ఖమ్మం జిల్లాలోని చింతకాని మండలం పందిళ్ళపల్లి కోమట్ల గూడెం చోట్ల అక్రమాలు చోటు చేసుకున్నప్పటికీ నివేదికలో వెలుగు చూసినప్పటికీ రాష్ట్రస్థాయి ఆదేశాలను పెద్దగా పట్టించుకోకుండా వ్యవహరించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మత్స్యకార సంఘాలలో అధికార దుర్వినియోగానికి నిధుల దుర్వినిగానికి పాల్పడినప్పటికీ నేటికీ చర్యలు తీసుకోకపోవడం విశేషం. ఖమ్మం జిల్లా మత్స్య శాఖలో గత పది సంవత్సరాలుగా జరిగిన కార్యకలాపాలపై సభ్యత్వాల నమోదుపై రాష్ట్ర ప్రభుత్వం మత్స్య శాఖ కమిషనర్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సమగ్రంగా విచారణ చేసి మత్స్య శాఖలో చోటు చేసుకున్న అవినీతి అక్రమాలు వెలికి తీసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు జిల్లా మత్స్యకారులు కోరుతున్నారు. కాగా ఖమ్మం జిల్లా మత్స్య శాఖ కార్యాలయం ప్రైవేటు సెటిల్మెంట్లు పంచాయతీలు సంఘాల మధ్య వివాదాలకు కేంద్రబిందువుగా మారిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. చేపలు వేట సమయంలో కొందరు కాంట్రాక్టర్లు దళారులు బినామీలు సంబంధిత జిల్లా శాఖ కార్యాలయంలోని అధికారులతో సంప్రదింపులు చర్చలు జరుపుతారని ఆ మేరకు ఫిషింగ్ ఆర్డర్లు మంజూరు చేస్తారని సంఘాల మీద ఫిషింగ్ ఆర్డర్ తీసుకోని ప్రైవే...

ఫోన్ ట్యాపింగ్ కేసులో బిగ్ ట్విస్ట్
హరీశ్‌రావుపై మరిన్ని సెక్షన్లతో కొత్త ఎఫ్ఐఆర్

- హరీశ్‌ను ఏ1గా, మాజీ డీసీపీ రాధాకిషన్‌రావును ఏ2గా చేర్చిన పోలీసులు
- హైకోర్టు ఆదేశాలతో పంజాగుట్ట నుంచి సిద్దిపేటకు కేసు బదిలీ
- పాత ఎఫ్ఐఆర్ కంటే అదనంగా పలు సెక్షన్ల కింద కేసు నమోదు



హైదరాబాద్:ఫోన్ ట్యాపింగ్ ఆరోపణల నేపథ్యంలో బీఆర్ఎ స్ సీనియర్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే టి. హరీశ్ రావుపై సిద్దిపేట పోలీసులు తాజాగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసులో హరీశ్‌రావును మొదటి నిందితుడుగా (ఏ1), టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు ను రెండో నిందితుడిగా (ఏ2) చేర్చారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును పంజాగుట్ట పోలీస్ స్టేషన్ నుంచి సిద్దిపేటకు బదిలీ చేసి, ఇక్కడ కొత్తగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం గమనార్హం. సిద్దిపేటకు చెందిన వ్యాపారవేత్త చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసు నమోదైంది. మరణించిన రైతుల కుటుంబాలకు తాను ఆర్థిక సాయం అందిస్తుండటంతో, తన పట్ల పెరుగుతున్న ప్రజాదరణను చూసి హరీశ్‌రావు కక్ష పెంచుకున్నారని చక్రధర్ గౌడ్ ఆరోపించారు. మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు ద్వారా తనను బెదిరించి, అక్రమ కేసుల్లో ఇరికించేందుకు కుట్ర పన్నారని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తనతో పాటు తన భార్య ఫోన్లను కూడా ట్యాప్ చేశారని, ఈ విషయాన్ని యాపిల్ సంస్థ పంపిన హెచ్చరిక సందేశాలు ద్వారా గుర్తించానని ఆయన వివరించారు.

ఈ వ్యవహారంపై చక్రధర్ గౌడ్ తొలుత 2024 డిసెంబర్ 1న పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కేసు విచారణ క్రమంలో సుప్రీంకోర్టు వరకు వెళ్లగా, అనంతరం కేసును సిద్దిపేటకు బదిలీ చేసి కొత్త ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.హైకోర్టు ఆదేశాల మేరకు సిద్దిపేట పోలీసులు పాత ఎఫ్ఐఆర్‌లోని అంశాలతో పాటు మరిన్ని అదనపు సెక్షన్లను ఈ కేసులో చేర్చారు. ఐపీసీ సెక్షన్లు 120బీ, 386, 409, 506, 419, 420, 467, 406 రెడ్ విత్ 34తో పాటు ఐటీ చట్టంలోని సెక్షన్ 66డీ కింద హరీశ్‌రావుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నవంబర్ 11 నుంచి కేటీఆర్ బస్సు యాత్ర..
29న భారీ బహిరంగ సభ

- కేటీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ బస్సు యాత్రకు సన్నాహాలు
- మేడిగడ్డ నుంచి గోదావరి బేసిన్ వరకు యాత్ర
- రైతుల సాగునీటి కష్టాలను ఎండగట్టడమే లక్ష్యం



హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బస్సుయా త్రకు సిద్ధమవుతున్నారు. ఈ విషయాన్ని బీఆర్ ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. నవంబర్ 11 నుంచి 14వ తేదీ మధ్య రెండు రోజుల పాటు కేటీఆర్ బస్సు యాత్ర చేపడతారని తెలిపారు. మేడిగడ్డ నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్ర, గోదావరి పరీవా హక ప్రాంతంలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల మీదుగా సాగుతుందని వివరించారు. ప్రా జెక్టుల ప్రస్తుత పరిస్థితిని పరిశీ లిస్తూ, రైతుల ఇబ్బం దులను ఆధారాలతో ప్రజలకు రి స్తామని పేర్కొన్నారు. మరోవైపు, తెలంగా ణ ఉద్యమంలో చారిత్రక ఘట్టమైన దీక్షా దివస్‌ను పురస్కరి ంచుకుని నవంబర్ 29న భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయిం చినట్లు గంగుల తెలిపారు. 2009లో కేసీఆర్‌ను అరెస్టు చేసిన అలుగునూరు లేదా నుస్తులాపూర్ ప్రాంతంలో ఈ సభను ఏర్పాటు చేయనున్నా మన్నారు. ఈ సభకు సుమారు 50 వేల మంది ప్రజలను లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

ఢిల్లీలో కదం తొక్కిన జవహర్ నగర్ మాజీ మేయర్ జవహర్ నగర్ డివిజన్ 3 అధ్యక్షులు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్.

● "ఓట్ చోర్ -- గద్దీ చోర్" నినాదాలతో

మారుమోగిన రాంలీలా మైదానం--

జవహర్ నగర్ నవంబర్ 2 (ప్రజావాణి ప్రతినిధి)

దేశ రాజధాని ఢిల్లీలోని రాంలీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ మాజీ మేయర్, జవహర్ నగర్ డివిజన్-3 కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ గారు పాల్గొన్నారు.దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలతో కలిసి "ఓట్ చోర్ -- గద్దీ చోర్" నినాదాలతో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శాంతి కోటేష్ గౌడ్ గారు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజల ఓటు హక్కుల రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ నుంచి మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, సత్యం వంశరాజ్,కుతాడి కుమార్, మాజీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్,కుతాడి రవి, మాజీ కార్పొరేటర్లు ప్రేమల శ్రీనివాస్, మనోహర్ రెడ్డి, మాట్లా వినయ్, డీఎస్ఎస్ ఎర్రగుడ్ల వెంకటేశ్వర్, కొలిపాక సాయి కిరణ్, నాయకం భాస్కర్,కన్నేమైనా రాజు యాదవ్, గజ్వేల్ శంకర్, వీర్ల భుజంగం, పొలాస కిరణ్, రామకృష్ణ, సుబ్రహ్మణ్యం, కిట్టు తదితరులు పాల్గొన్నారు.





ఉదారత చాటుకున్న ప్రముఖ వైద్యులు ఆనంద్ రావు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత..

మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి నవంబర్ 02



కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని హంగర్గ గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యుడు ఆనంద్ రావు తమ ఉదారతను మరోసారి చాటుకుంటున్నారు.. ఆయన తమ మండలం, తమ నియోజకవర్గంలో ఆయా రకాల సామాజిక, మరియు సేవా కార్యక్రమాల్లో తమ వంతు కృషి చేస్తున్నారు.. జుక్కల్ మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన దళిత సమాజానికి జాలయ్య మేస్త్రి రోడ్డు ప్రమాదంలో రెండు రోజుల క్రితం మృతి చెందడంతో ఈ విషయం తెలుసుకున్న డాక్టర్ ఆనంద్ రావు ఆదివారం రోజున వారి నివాసానికి వెళ్లి మృతిని కుటుంబానికి ప్రగఢ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేశారు.. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో ఆ కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు.. మృతుని భార్య శాంతమ్మకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.. ఈ సందర్భంగా దళితులు గ్రామస్తులు డాక్టర్ ఆనంద్ రావుకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు... ఈ సందర్భంగా పెద్ద ఏర్గీ గ్రామ సర్పంచ్ అస్పత్ వార్ అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ అస్పత్వార్ వినోద్, గజానంద్ తదితరులు పాల్గొన్నారు..

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కార్



నారాయణఖేడ్ నియోజకవర్గం:- (ప్రజావాణి) ఇంచార్జ్ మదుసుదన్

నారాయణఖేడ్: నియోజకవర్గంలోని అబ్బెంద గ్రామానికి చెందిన పట్లోళ్ల జ్ఞాన్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కార్ ఈరోజు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి కుమారుడు రాంరెడ్డిని కలిసి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, రామ్ శెట్టి, శాంత్ కుమార్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ ప్రసాద్ సేవలు అభినందనీయం: సీఐ వడ్డేపల్లి మురళి

ముదిగొండ, ప్రజావాణి

ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించిన కృష్ణ ప్రసాద్‌కు న్యూ లక్ష్మీపురం రిసార్ట్‌లో ఘనంగా పదవి వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్‌హెచ్ఓ, సీఐ వడ్డేపల్లి మురళి హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా సీఐ వడ్డేపల్లి మురళి మాట్లాడుతూ, ఎస్సై కృష్ణ ప్రసాద్ ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన కాలంలో బాధ్యతాయుతంగా, నిబద్ధతతో సేవలందించారని కొనియాడారు.విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ, సహచరులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించడం ప్రతి పోలీసు అధికారి అనుసరించాల్సిన అంశాలని పేర్కొన్నారు.పోలీసు శాఖలో ప్రతి అధికారి తనకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందారు అని సీఐ సూచించారు.



ఎస్సై కృష్ణ ప్రసాద్ భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన కాలంలో తనకు సహకరించిన ఉన్నతాధికారులు, సహచర పోలీసు సిబ్బంది, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ముదిగొండతో తనకు ఏర్పడిన అనుబంధం ఎప్పటికీ గుర్తుండిపోతుందని పేర్కొన్నారు.అనంతరం ఎస్సై కృష్ణ ప్రసాద్‌ను పోలీసు అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో కుసుమంచి సీఐ సంజయ్ కుమార్, ఖమ్మం రూరల్ సీఐ రాజు, ముదిగొండ,నేలకొండపల్లి, తిరుమలాయపాలెం, కామేపల్లి, కూసుమంచి మండలాల ఎస్సైలు, పోలీసు అధికారులు, సిబ్బంది, ఎస్సై కృష్ణ ప్రసాద్ కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలి- పీఏసీఎస్ చైర్మన్ ఒగ్గు దామోదర్

బెజ్జంకి, నవంబర్ 2 (ప్రజావాణి)



సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని ఏడు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ దామోదర్ ఆదివారం ప్రారంభించారు. ముత్తన్నపేట, వీరాపూర్, తోటపల్లి, బెజ్జంకి క్రాసింగ్,గుగ్గిళ్ల, రేగులపల్లి,చిలాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ దామోదర్ మాట్లాడుతూ.. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని కోరారు. ప్రైవేట్ వ్యాపారులు,దళారులను నమ్మి తక్కువ ధరకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లు చేసి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్లు,మార్కెట్ కమిటీ పాలకవర్గం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల శ్రీనివాస్,బెజ్జంకి మండల ఎస్సి సెల్ అధ్యక్షులు బోయిని ప్రశాంత్,నాయకులు,ఆయా గ్రామాల సర్పంచ్ లు, పాలక వర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్‌లో డ్రగ్స్ కలకలం.. ఇద్దరు అరెస్ట్!

● **10.50 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం..**

రూ.1.26 లక్షల విలువైన మత్తు పదార్థాలు పట్టివేత

● **బెంగళూరుకు చెందిన సలోజ్ నుంచి కొనుగోలు చేసినట్లు విచారణలో వెల్లడి**

● **పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం పోలీసుల గాలింపు**

అమీన్‌పూర్, (ప్రజావాణి): అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మత్తు పదార్థాల అక్రమ రవాణాపై పోలీసులు దాడులు నిర్వహించి ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. బీరంగూడ సోమవారం మార్కెట్ బస్‌స్టాప్ సమీపంలో అక్టోబర్ 31న విశ్వసనీయ సమాచారంతో దాడి చేసిన పోలీసులు హృతిక్ డి. పాటిల్ (26), సిద్ధార్థ్ (25)లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 10.50 గ్రాముల ఎండీఎంఏ,రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన మత్తు పదార్థాల విలువ సుమారు రూ.1.26 లక్షలుగా పోలీసులు వెల్లడించారు.ప్రాథమిక విచారణలో నిందితులు బెంగళూరుకు చెందిన సలోజ్ వద్ద



ఎండీఎంఏ కొనుగోలు చేసినట్లు వెల్లడైంది. పరారీలో ఉన్న సలోజ్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ ఘటనపై అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 787/2026తో ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేశారు. అరెస్టయిన ఇద్దరినీ న్యాయస్థానంలో



హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మండడి ప్రవీణ్ రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు సైబరాబాద్ పోలీసులు కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు.

నీటి భద్రతే రైతుకు భరోసా.. శాలపల్లిలో ఫామ్ పాండ్ నిర్మాణం ప్రారంభం

వేలేరు, నవంబర్ 2: హనుమకొండ జిల్లా వేలేరు మండలం శాలపల్లి గ్రామంలో పథకం కింద రెండవ ఫామ్ పాండ్ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ కూరపాటి అశోక్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. రైతు అదర రాజయ్య విజ్ఞప్తి మేరకు పనులను వెంటనే చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఫామ్ పాండ్ల ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకొని భూగర్భ జలాలను పెంపొందించుకోవచ్చని, కరువు పరిస్థితుల్లో రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. గ్రామంలోని ప్రతి రైతు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎర్రగొల్ల రమేష్, గ్రామ కార్యదర్శి విజయ్, ఖీూ సంపత్, మెట్టు హరిత తదితరులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు

వీరగోని బాలరాజు కు వీల్ చైర్ అందజేసి మానవత్వం చాటుకున్న ఏల సుందర్

జనగామ జిల్లా ప్రతినిధి జె.ఉపేందర్, నవంబర్ 02 (ప్రజావాణి):

జిల్లా లోని దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరగోని బాలరాజు కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు కింద పడటం వలన తీవ్రంగా కాలు ఫ్రాక్చర్ కావడం జరిగింది. ప్రస్తుతం వారు ఇంటి వద్దనే చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సుందర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు ఏల సుందర్ సోమవారం హుటాహుటిన వీరగోని బాలరాజు నివాసానికి వెళ్లారు.వారి కుటుంబ సభ్యులను కలిసి బాలరాజు ఆరోగ్య పరిస్థితి, జరుగుతున్న చికిత్స వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బాలరాజు నడవడానికి ఇబ్బంది పడుతున్నారని తెలుసుకుని, వారి కోరిక మేరకు తక్షణ



సహాయంగా వీల్ చైర్ (తోపుడు బండి) ని సుందర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున అందించారు. పార్టీ కష్టకాలంలో ఉన్నా, కార్యకర్తలకు అండగా ఉంటామని, ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాలకు ముందుంటామని ఏల సుందర్ ఈ సందర్భంగా తెలిపారు.వీల్ చైర్ అందజేసినందుకు వీరగోని బాలరాజు కుటుంబ సభ్యులు, బంధువులు ఏల సుందర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు చిలుపురం సోమయ్య, ఇంద్రసేన రెడ్డి, తోటకూరి కిష్టయ్య, గొడిశాల మల్లేష్, కారూపోతుల సారంగపాణి, ఉప్పల సామ్రాట్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com